




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 201 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 18 ఆగష్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# అగ్గిపెట్టె హరీశ్... రవ్వంత రేవంత్ .. పేర్లు..పోస్టర్ సెటైర్లు




**అక్షరవిజేత,హైదరాబాద్ :** పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తరహాలో 'వాడు- వీడు' అంటూ సహచర రాజకీయ నాయకులను దూషించే తీరు తెలంగాణ రాజకీయాల్లో లేదు. ఆ మధ్యలో కాస్తంత వేడెక్కినా తర్వాత ఎవరికి వారు వెనక్కుతగ్గారు. అయితే, రుణ మాఫీ పుణ్యమాని ఇప్పుడు సవాల్-ప్రతి సవాల్ రాజకీయం నడుస్తోంది. రైతు రుణ మాఫీని పూర్తిస్థాయిలో చేయలేదని ప్రతిపక్ష బీఆర్ఎస్.. మూడు విడతల్లో రూ.2 లక్షల వరకు రుణమాఫీని చేసేశామని అధికార కాంగ్రెస్ ఘంటాపథంగా చెబుతోంది. అయితే, దీనికిముందు ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం కనుక అలా చేస్తే తాను సిద్దిపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ చేశారు.

### ఆగస్టు 15 దాటింది.. మాఫీ పూర్తయింది..

మొన్నటి 15వ తేదీన సీఎం రేవంత్ ఖమ్మం జిల్లా వైరా సభలో మూడో విడత మాఫీని ప్రకటించారు. దీంతోనే ప్రక్రియ మొత్తం పూర్తయిందని చెప్పారు. అంతేగాక.. హరీశ్ రాజీనామా చెయ్ అని డిమాండ్ చేశారు. లేదా ఏట్లో దూకు అంటూ తీవ్ర వ్యాఖ్యలూ చేశారు. దీంతో హరీశ్.. మీ రాజీనామా ఎప్పుడంటూ పోస్టర్లు వెలిశాయి. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అభిమానుల పేరిట ఈ పోస్టర్లు వేశారు. హైదరాబాద్ బేగంపేట, రసూల్ పుర బస్టాప్, ప్రకాశ్ నగర్ మెట్రో స్టేషన్లలో పోస్టర్లు కలకలం రేపాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నందని, దమ్ముంటే హరీశ్ రావు తన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని సవాల్ చేస్తూ పోస్టర్లలో రాశారు. అయితే, ఇందులో హరీశ్ ను ఉద్దేశించి రుణమాఫీ అయిపోయే.. నీ రాజీనామా యాడబోయే అగ్గిపెట్టె హరీశ్ రావ్? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం కాగా ఆయనను అరెస్టు చేసి ఖమ్మం తరలించారు. అప్పుడు సిద్దిపేటలో హరీశ్ రావు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేశారు. దీనిని విమర్శకులు ప్రస్తావిస్తూ.. పెట్రోల్ దొరికిన హరీశ్ రావు అర్ధరూపాయి అగ్గిపెట్టె దొరకలేదు అని ఎద్దేశా చేస్తున్నారు. మరోవైపు పెట్రోల్ పోసుకుని నిప్పు పెట్టుకున్న శ్రీకాంతాచారి ఆత్మహత్య చేసుకున్న వైనాన్ని దీనికి సందర్భోచితంగా ప్రస్తావిస్తున్నాయి. అందుకనే "అగ్గిపెట్టె హరీశ్ రావు" అని సంబోధిస్తున్నాయి .

### రవ్వంత రేవంత్ అంటూ..

ఇక బీఆర్ఎస్ నాయకులు రుణ మాఫీపై సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారంటూ భారీగా ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. మాఫీ అరకొరగానే చేశారంటూ ఎదురుదాడి చేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను తెరపైకి తెస్తున్నారు. రూ.40 వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేస్తానంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్.. ఇప్పుడు ఆ మొత్తాన్ని సగానికిపై కుదించారంటూ ధ్వజమెత్తుతున్నారు. మాఫీ చేసింది రూ.17 వేల కోట్లు మాత్రమేనంటూ ఆరోపిస్తున్నారు. దీనినే చేసింది రవ్వంత.. చెప్పుకొనేది కొండత అంటూ హైదరాబాద్ సహా పలుచోట్ల పోస్టర్లు ఏర్పాటు చేశారు. పదునైన విమర్శలు, సబ్జెక్ట్, గణాంకాలు, సామెతలతో ప్రత్యర్థులపై విరుచుకుపడే రేవంత్ ను టీడీపీలో ఉన్నప్పటి నుంచి కాంగ్రెస్, వైసీపీ, బీఆర్ఎస్ లు రవ్వంత రెడ్డి అని విమర్శించేవి. రేవంత్ పర్సనాలిటీ పరంగా కూడా కాస్త చిన్నగా కనిపించేవారు కావడంతో రవ్వంత అని ఎద్దేవా చేశారు. రేవంత్ పేరు ప్రస్తావించకున్నా..ఇప్పుడదే పదాన్ని పోస్టర్లకు ఎక్కించి విమర్శిస్తున్నారు.

# కోసిగి లో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-కోసిగి మండలంలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ బలమైనది: ఎస్ఐ సతీష్ కుమార్**

**- గర్భిణీలు,బాలింతలు,అనాధలకు పండ్లు,బ్రెడ్లు,పాలు పంపిణీ.**

**- ఎస్సై సతీష్ కుమార్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ కుమార్ కు ఘన సన్మానం.**





**అక్షరవిజేత,కోసిగి :** కర్నూలు జిల్లా,కోసిగి మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీయూ డబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరామ్, తాలూకా సహాయ కార్యదర్శి రాజేష్,మండల అధ్యక్షులు షబ్బీర్,ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోసిగి ఎస్సై సతీష్ కుమార్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ బలంగా ఉందని మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు పోరాడుతున్నారని నా సర్వీసులో ఇప్పటివరకు చాలాచోట్ల పనిచేశానని అయితే కోసిగి మండలంలోని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా తొందరగా అధికారుల కంటే ముందుగానే సంఘటన జరిగిన స్థలాలకు చేరుకొని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు 67వ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్న ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ కుమార్,డాక్టర్ రజిత లు మాట్లాడుతూ జర్నలిస్టులు జీతభత్యాలు లేకుండా పనిచేయడం ఎంతో మెచ్చుకోదగ్గ విషయమని ప్రభుత్వం కూడా జర్నలిస్టుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అందించాలని వారు తెలిపారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్ మాట్లాడుతూ దేశంలోని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ ఎంతో చరిత్ర కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని దేశంలోనూ రాష్ట్రంలోనూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని ఆయన అన్నారు.అలాగే కోసిగి,కౌతాలం, పెద్దక డబూరు, మంత్రాలయం మండలాలతో పాటు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణం చేపట్టాలని జర్నలిస్టులు పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాల ల్లోనూ, కళాశాలలోనూ ఉచిత విద్య అందించడంతోపాటు జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వ ,ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేలాగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే

# వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి




**అక్షర విజేత,మానకొండూరు:** మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలో మండల అధికారుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మండలంలో పని చేసి బదిలీపై వెళ్తున్న మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీలకు వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. బదిలీపై వెళ్తున్న వారికి వీడ్కోలు పలుకుతూ నూతనంగా వచ్చిన వారికి స్వాగతం పలికారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి మీరు ఇంతకాలం మా మండలంలో పని చేసి బదిలీపై వెళ్తున్న ప్రతి ఒక్కరికి నా శుభాకాంక్షలు. మీరు ఎక్కడ పనిచేసిన మీరు ఆ గ్రామానికి మరియు మండలానికి చేసిన సేవలు అక్కడి ప్రజలు మర్చిపోకుండా ఉండేలా గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రస్తుతం గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేనందున మీరే గ్రామాల్లో మీరే పెద్దదిక్కు గా ఉన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి. గ్రామాల్లో అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు జవాబుదారిగా ఉంటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి అక్కడి ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయండి అని అన్నారు.

# కోలోకత్తా ఘటనపై పెద్ద శంకరంపేట వైద్యుల నిరసన

**-24 గంటల పాటు సాధారణ వైద్య సేవలు నిలిపివేత..**




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** కోల్ కతా లో వైద్యురాలని అమానుషంగా లైంగికంగా దాడి చేసి హత్య చేసిన నేరస్థులను కఠినంగా శిక్ష విధించాలని పెద్ద శంకరంపేటలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు.. 24 గంటలపాటు చేపట్టనున్న ఈ నిరసన కార్యక్రమం లో అత్యవసర సేవలను మినహాయించి సాధారణ సేవలను బహిష్కరించారు.. పేటలోని వివిధ ప్రవేట్ హాస్పిటల్ లతోపాటు ప్రథమ చికిత్స లయాలు కూడ మూసివేసి డాక్టర్లు ప్లకార్డులను ప్రదర్శిస్తూ బాధిత వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. డాక్టర్లకు వైద్య సిబ్బందికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి, డాక్టర్ పద్మాలయ శ్రీనివాస్, రాఘవులు, ఫణి కుమార్, గుజ్జరి అనిల్, రవి, ప్రకాష్, విట్టల్. మహిపాల్,తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల తల్లిదండ్రులే ప్రథమ గురువులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్





**అక్షర విజేత కృష్ణ** నేడు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు ప్రధానోపాధ్యాయులు గారి ఆధ్వర్యంలో, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సమక్షంలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో భాధ్యత గల పౌరులను తీర్చిదిద్దడం, పాఠశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల క్రమశిక్షణ, వెనుకబడిన విద్యార్థుల గురించి, ఇంటిలో చదువే వాతావరణం మరియు విద్యార్థుల ప్రవర్తన సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులతో కూలంకషంగా చర్చించి, పై విషయాల పట్ల ప్రతి ఒక్కరూ భాధ్యతగా మెలగాలని కోరడం జరిగింది అని అదేవిధంగా 5వ తరగతి విద్యార్థులను తెలుగులో, 4వ తరగతి విద్యార్థులను ఇంగ్లీషులో, 3వ తరగతి విద్యార్థులను గణితంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో తరగతి గదులలో విద్యార్థుల చేత పఠనం ఓరల్ రీడింగ్ ఫ్లూన్సీ రీడింగ్ కంప్రెహేన్షన్ కూడిన, తీసివేతలు మరియు ఏక్కాలలలో ప్రదర్శన చేయించటం జరిగింది అని తల్లిదండ్రులు సంతృప్తి చెందారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మా వంతు సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, రాధరాణి, లక్ష్మీ నారాయణ, సహాయకులు బి అంజనేయులు, డి నిజగుణ శివయోగి, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ, మునిబాయి, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మహ్మద్ గౌస్, బాల్ రాజ్, అంజప్ప, మారేప్ప, సిద్దు, బస్వరాజ్, చిన్న బాలప్ప, శివాజీ, రామప్ప, హన్నంతు, నాగప్ప, తమ్మప్ప, గోపాల్, ఆశప్ప, నరసింహ, తాయమ్మ, హన్మంతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**అక్షర విజేత నంగునూరు:-** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో నంగునూరు మండలంలోని నంగునూర్, నర్మెట్ట అంక్షాపూర్ ,గట్ల మల్యాల, బద్దిపడగ, రాజగోపాల్ పేట్, మగ్దుంపూర్ పాలమాకుల పాఠశాలల్లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరులో ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గారు రక్షాబంధన్ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు శ్రీ జైపాల్ యాదవ్ మాట్లాడుతూ నీకు నేను రక్ష ,నాకు నువ్వు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో దేశం యొక్క విశిష్టతను కాపాడాలని మన సంస్కృతిని రక్షించాలని విద్యార్థులను కోరడం జరిగింది.గట్ల మల్యాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షులు ముంద్రాతి రాములు గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని విద్యార్థులను కోరడం జరిగింది.ప్రాథమిక పాఠశాల అంక్షాపూర్ లో జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగను ప్రభుత్వం జనరల్ హాలిడే గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు బీరకాయల తిరుపతి,సిద్దిపేట జిల్లా బాధ్యులు కత్తుల రామ్ రెడ్డి , మురళి ,సతీష్ చంద్రకాంత్ రాజేశ్వర్ రెడ్డి, గోవర్ధన్ మన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ ,యాదవ్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రుద్రారం పిఎసిఎస్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**





**అక్షర విజేత పటాన్చెరు** రైతు ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటి సారిగా రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. త్వరలోనే రైతు భరోసా నిధులు సైతం విడుదల కాబోతున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన గోదాములను నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీకి సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రసాద్ రెడ్డి, రాజు, నరసింహారెడ్డి, వెంకన్న, యాదయ్య, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తిప్పారం పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్





**అక్షర విజేత కొండపాక** కుకునూరు పల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రక్ష కట్టి సోదర భావాన్ని చాటారు. నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ రక్షాలు కట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే లయన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థులకు రాగి జావా తాగడం కోసం గ్లాసులను ఉపాధ్యాయులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, ఏఏపీసి చైర్మన్ రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ అంశాల పై క్లాసులు బోధించిన ఐ ఎఫ్ టి యు



**అక్షర విజేత సిద్దిపేట** జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్. సిద్దిపేట బి జె ఆర్ భవన్ లో 2వ రోజు కొనసాగుతున్న పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు హాజరైన పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, భాస్కర్,తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్.కుమార్,రాజేశ్వర్.శ్రీకాంత్,శ్యాం, కిరణ్, చరణ్,తిరుపతి,శ్రీను,కార్తీక్,రాణా ప్రతాప్,ఉదయ్ వివిధ జిల్లాల విద్యార్థి ప్రతినిధులు..

# సమాజ పరిపూర్ణ భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి మండల విద్యాధికారి జయరాములు



అక్షర విజేత పెబ్బేర్ చెంచువాడ7వ వార్డులో ,ఉన్న ప్రాథమిక పాఠశాల, పెబ్బేరు మండలంలో శనివారం ప్రధానోపాధ్యాయులు ,దాసరి చిన్నరాములుఅధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్.లోఉమ్మడి పెబ్బేరుమండల విద్యాధికారి శ్రీ జయరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు ,చిన్నరాములు మాట్లాడుతూ PTM కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు.

అనంతరం మండల విద్యాధికారి జయారాములు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, సమాజం కృషిచేయాలన్నారు. పాఠశాలలో సమాజం భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెల ఒక్కసారైనా పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిపైన, ఉపాధ్యాయుల పనితీరు పైన, పాఠశాలలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులతో చర్చించాలని తెలియజేశారు. తెలుగు మరియు ఆంగ్లంలో విద్యార్థులు పాఠ్యాంశాలను చక్కగాచదవారు.

రాష్ట్ర వ్యాప్తంగా పలు సంఘటనలు నమోదవుతున్నందున సందర్భాన మధ్యాహ్న భోజన సిబ్బంది మరింత జాగ్రత్తగా మెనూ ప్రకారం వర్షాకాలం కావడం వల్ల దోమలు వలకొండ వంట చేసి సామాన్లు పరిశుభ్రంగా చేసి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మధ్యాహ్న భోజనం వండిన తర్వాత ఏజెన్సీలో ఒకరు ఉపాధ్యాయులో ఒకరు తప్పకుండా రుచి చూడాలని తెలియజేశారు. ఈ విషయంలో ఇరు మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున తల్లిదండ్రులు పాఠశాలకు ఒక టీచర్ను కేటాయించాలని కోరగా వర్క్ అడ్జెస్ట్ మెంట్ లో తప్పకుండా ఈ పాఠశాలకు ఒక టీచర్ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా నేడు నిర్వహించిన PTM సమావేశ వివరాలను TELANGANA SCHOOL EDUCATION APP లో వెంటనే నమోదు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఎపిపిసి ఛైర్పర్సన్ శ్రీమతి పార్వతి శివసాయి గారు, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డాక్టర్ మరణానికి కారకలైన వారిని కఠినంగా శిక్షించాలి

-గౌరీపట్నం పిహెచ్సి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



అక్షర విజేత, గోపాలపురం, గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం డాక్టర్లు వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈనెల 9వ తేదీన కలకత్తా ఆకకర్ హాస్పటల్ పనిచేస్తున్న డ్యూటీ డాక్టర్, పైఅర్ధరాత్రి సమయంలో విధుల్లో ఉండగా కొందరు దుండగు డాక్టర్ ని దారుణంగా హత్యచేసారు.ఈ చర్యను ఖండిస్తూ గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు .సతీష్, ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి. గౌరీపట్నం మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి నిరసనను తెలియజేశారు. సందర్భంగా డాక్టర్ జి సతీష్ మాట్లాడుతూ.

నిరంతరం ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్న, వైద్యులు, వైద్యసిబ్బంది పై ఇటువంటి దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఏ కృష్ణుడు, బి అశోక్ వర్ధన్, జిల్లా పరిషత్ విద్యార్థులు, మండల పరిషత్ త్ విద్యార్థులు. ఆరోగ్య సిబ్బంది, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ హత్యకు నిరసన ర్యాలీ



అక్షర విజేత, గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హరి చందన ఆధ్వర్యంలో శనివారం నాడు కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి హత్య చేసినందుకు నిరసనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జి హరిచంద్ర న మాట్లాడుతూ డాక్టర్ హత్యకు కారకలైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. మళ్లీ ఇటువంటి చర్యలు తలెత్తకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఫార్మసిస్ట్, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ భవన నిర్మాణం పై రెవెన్యూ అధికారులు మౌనం ఎనక అంతరాయం ఏంటి



అక్షర విజేత. అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో పట్టు పరిశ్రమల శాఖకు సంబంధించిన స్థలాన్ని ఓ గిరిజన నేత్రుడు బడా వ్యాపారి అక్రమించి దజ్జాగా బహుళ అంతస్తులు భవన నిర్మాణం చేపడుతున్న రెవిన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉండి పోతున్నారుని ఈ ప్రాంత ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అరకు లోయలో పట్టణములో చిన్న చిన్న భవనాలు గిరిజనలు నిర్మిస్తే రెవిన్యూ అధికారులు కొరడాలు జులిపించే ఓ బడా వ్యాపారి జజ్జాగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి భారీ బహుళ అంతస్తులు నిర్మాణం చేపట్టిన ఎందుకు మౌనంగా ఉండిపోతూ పట్టించుకోవడంలేదని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు. పేదలబుడు పంచాయితీ అరకు వ్యాలీమండలంలోని చెందిన ఓ గిరిజన నేత్రుడు బడా వ్యాపారి అరకులోయ తాసిల్దార్ కార్యాలయానికి కూ కూత వేటు దూరంలో ఉన్న పట్టు పరిశ్రమల శాఖకు సంబంధించి స్థలాన్ని దర్జాగా ఆక్రమించి ఎద్దచ్చుగా నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంతంలో కథలు కథలుగా చర్చించుకోవడం జరుగుతుంది. అయినప్పటికీ ఇంతవరకు రెవెన్యూ అధికారులు జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పై రెయిన్యూ అధికారులు కొంత ముడుపులు తీసుకున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి గిరిజన నేత్రుడు బడా వ్యాపారి కావడంతో స్థానిక రెవెన్యూ యంత్రాంగం నిమ్మ కి నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత గిరిజనులు బగ్గు మంటున్నారు . పంచాయితీ అధికారులు ఓ బడా నేత ధర్జాగా ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ స్థలములో అక్రమ భవనం నిర్మాణం చేపట్టి అధికారులకు సవాలు విసురుతున్న అధికారులు ఎందుకు నిమ్మకు నీరత్తినట్టు వ్యవహరిస్తున్నారంటూ ఆదివాసి ప్రజలు అంటున్నారు. సామాన్యులకి ఒక రీతి బడా నేతకు మరో నీతి అంటూ ఈ ప్రాంత ప్రజలు రాజ్యాంగ బాణాలు సంధిస్తున్నారు రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి సొంత ఇంటి నిర్మాణం చేపట్టిన పంచాయితీ ఉద్యోగు ఇదే అదునుగా పట్టు పరిశ్రమల శాఖ స్థలాన్ని ఆక్రమించి బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపట్టి ఎటువంటి భయము లేకుండా ఉంటున్నప్పటికీ ఎందుకు గిరిజన సంఘాలు రాజకీయ పక్షాలు సేవ సంస్థ ప్రతినిధులు మౌనంగా ఉండిపోతూ మీనా మీసాలు లెక్కబెడుతున్నాయని పలువురు గుసగుసలు అనుకుంటున్నారు ఆ గిరిజన నేత్రుడు బడా వ్యాపారి అయితే మాత్రం ప్రభుత స్థలాన్ని ఆక్రమించవచ్చా అక్రమ భవనం నిర్మాణం చేపట్టవచ్చా అని చర్చ విస్తృతంగా ఇక్కడ జరుగుతుంది ఇప్పటికైనా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరు .పాడేరు డివిజన్ అధికారులు జెసి ఇతర అధికారులు స్పందించి తక్షిడమే పట్టు పరిశ్రమ సాగ చెందిన స్థలంలో జరిగిన అక్రమ భవన నిర్మాణం పై విచారణ జరిపించి ఆ భవనాన్ని తక్షణమే పనులని ఆపి వెయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గిరిజన నేత్రుడిని సహకరించిన అరకులోయ రెవెన్యూ పంచాయతీ ఉద్యోగులపై కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు. కాగా ఓ బడా వ్యాపారి ప్రభుత సలములో ఇష్ట రాజ్యాంగ నిర్మిస్తున్న క్రమ భవన నిర్మాణం పై స్థానిక రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సదాశివపేట బంద్ విజయవంతం భారీ నిరసన ర్యాలీ





అక్షర విజేత సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం నందు గత కొంతకాలంగా బంగ్లాదేశ్లో జరుగుతున్న మరణ హోమాన్ని ఖండిస్తూ బంగ్లాదేశ్ హిందూ మహిళలని కాపాడాలని భారీ ఎత్తున సదాశివపేట పట్టణాన్ని బంద్ నిర్వహించి నిరసన ర్యాలీని హిందూ సంఘాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకులతోపాటు మైనార్టీ కౌన్సిలర్లు కూడా పాల్గొని బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్దతుగా నినాదాలు చేసి బంగ్లాదేశ్ హిందువులను కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి నాయకులు మాట్లాడుతూ మతపరమైన దాడులు ఆ దేశానికి మంచిది కాదు ఇలాంటి దాడులు ఆపకపోతే కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్ పై ఐక్యరాజ్యసమితిలో మరియు ఇతర దేశాలతో ఆదేశం యొక్క దూకుడికి అడ్డుకట్ట వేసి బంగ్లాదేశ్ హిందూ మహిళలను కాపాడడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి దాడులను ఏ రాజకీయ పార్టీ కూడా సమర్థించదు కాబట్టి భారతీయులందరం బంగ్లాదేశ్ హిందువులకు తోడుగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిరం నుండి శ్రీ రామ కళామందిరం మీదుగా గాంధీ చౌక్ నుండి సదాశివపేట బస్టాండ్ వరకు చేరుకొని జాతీయ రహదారిపై తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి బంగ్లాదేశ్ దాడులను అరికట్టకపోతే తీవ్రమైన పరిణామం ఎదుర్కోవాలని బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సదాశివపేట ప్రజా ప్రతినిధులు హెచ్చరించి వినతి పత్రాన్ని తహసిల్దార్ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ కాషాయ జెండాలు ధరించి జాతీయ జెండాలు కూడా చేత భూమి భారతీయుల యొక్క సమైక్యతను చాటి హిందువులకు మద్దతుగా చాలామంది మైనార్టీ సోదరులు ఈరోజు వారి వ్యాపార సంస్థలను మూసుకోవడం సదాశివపేట ప్రజల్లో ఉన్నటువంటి ఐక్యతను చాటడం జరిగింది ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ప్రజా ప్రతినిధులకు మహిళలకు చిన్నారులకు సోషల్ మీడియా ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి సహకరించినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



# లైంగిక వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**అక్షర విజేత, గోపాలపురం** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి బిహెచ్ ఎస్ఆర్ అండ్ వీఎల్ఎం డిగ్రీ పిజి కళాశాలలో శనివారం నాడు హెచ్ఐవి ఎయిడ్స్, మరియు లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిస్టిక్ ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ సౌజన్యంతో ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆద్వర్యంలో, డిస్ట్రిక్షి ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ సౌజన్యంతో సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు

ఎయిడ్స్ వ్యాధి ఎన్నో రకాలుగా వస్తుందని. వాటిని మనం ఎలా అరికట్టాలి వాటి మార్గాల కోసం పూర్తిస్థాయిలో వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ ఎస్ వెంకటేష్, కే మహీధర్, పీజీ ప్రియాంక, పి కర్రీస , సుబ్బు, పి నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన హమాలీ సంఘం అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మంత్రి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి గంజ్ హమాలీ సంఘం నూతన అధ్యక్షులు ఆడెం.చంద్రయ్య ని నిరంజన్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాములో కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించారని స్థానికంగా సంఘాలకు కమ్యూనిటీ హాల్స్, విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి అన్ని విధాలుగా వారికి అండగా ఉన్నామని భవిష్యత్తులో కూడా కార్మిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్,స్టార్. రహీమ్, చిట్యాల.రాము,కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**-నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ యాదవ్.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి స్నేహం ఓ మధురమైన అనుభూతి. దీనికి వయసుతో నిమిత్తం లేదు. ఆటపాటలాడే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలో స్నేహ భావం ఉంటుంది. అటువంటి స్నేహాని అనుభవిస్తేనే తెలుస్తుంది. సృష్టిలో నా అనేవారు, బంధువులు లేని వారైన ఉంటారేమే గాని స్నేహితులు లేని వారుండరు. ఇంట్లో చెప్పలేని సమస్యలు, బాధలు సైతం వీరితో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని ఓదార్పు పొందుతాం. అదే స్నేహం. 'స్నేహం ప్రకృతి వంటిది. అది ఆహ్లాదంతో పాటు ఎంతో హాయినిస్తుంది'. 'జీవనయానంలో స్నేహం శ్వాస వంటిది'. స్నేహం ఎంతో తియ్యనైంది. అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం. స్నేహితులతో కలిసి ఉంటే కలిగే ఆనందం చెప్పలేనిది. ప్రవిత్రమైన స్నేహం ఉండాలి. అటువంటి స్నేహంలో ఎంతో ఆనందం ఉంటుంది. అలాంటి స్నేహాన్ని స్నేహితులను

వనపర్తి జిల్లా కేడీఆర్ కు చెందిన చిలుక క్రాంతి చంద్ర సంపాదించుకున్నాడు. చిలుక క్రాంతి చంద్ర ప్రమాదం జరిగి మరణించారు. శనివారం అతని స్మార్థకం పదో తరగతి బ్యాచ్ యొక్క స్నేహితులు వనపర్తి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ సెంటర్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.తమ మిత్రుడు మరణించిన మా అందరి మనసులో చిరకాలం ఉండాలని తమ మిత్రునితో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని తోటీ మిత్రులు రక్తదానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్రాంతి చంద్ర నాన్న, నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ యాదవ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మనీకంఠ, పవన్, బ్లడ్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ పై దాడి





**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ లోకి అక్రమంగా ప్రవేశించి ప్లెక్సీ చింపివేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది సిద్దిపేట ఏసీపీ మధు, కేసుల వివరాలు తెలియపరుస్తూ.

17 తారీకు 8 నేల 2024 అర్ధరాత్రి టైం 1 నుండి 1:30 గంటల మధ్యన కాంగ్రెస్ కార్యకర్తలు అత్తు ఇమామ్, మమ్మద్ గౌస్ఉద్దీన్, నవాజ్ బాబా, మున్నా, నలుగురు కలిసి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ అక్రమంగా ప్రవేశించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అని రాసి ఉన్న ప్లెక్సీ బోర్డును చింపివేసినారని ఎమ్మెల్యే పిఎ శేషు కుమార్, దరఖాస్తు ఇవ్వగా రాత్రి 01:50 నిమిషాలకు పై వ్యక్తులపై సి ఆర్. నం 406/2024 యు/ఎస్ 329 (3), 324 (2), ఆర్/డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, ఎస్ఐ నరసింహారావు.

నిన్న కాంగ్రెస్ కార్యకర్తలు మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్లెక్సీలు కట్టినారు. రుణమాఫీ పూర్తిగా రెండు లక్షలు మాఫీ చేయడం జరిగింది. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పదవికి రాజీనామా చేస్తానని అప్పట్లో ప్రకటించినందున రాజీనామా చేయాలని నాలుగైదు ప్రదేశాలలో ప్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సిబ్బందితో కలిసి ఇరువర్గాలను సామరస్యంగా మాట్లాడి ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలు చేపట్ట వద్దని ఇరు వర్గాలకు తగు సూచనలు సలహాలు చేసి పంపించేయడం జరిగింది. పై సంఘటనపై కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు కట్టిన ప్లెక్సీల విషయంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కి నివేదిక పంపించడం జరిగింది.

శనివారం రోజు ఉదయం అందాజా 11 గంటల సమయంలో కరీంనగర్ రోడ్డు అత్తర్ పటేల్ కాంప్లెక్స్ కు కట్టిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీని చింపివేసిన ఎర్రబాబు తండ్రి చంద్రయ్య, గ్రామం గట్ల మల్యాల తప్పేట పరుశురాం తండ్రి లింగం, గ్రామం బద్దిపడగా ఇరువురి పై కేసు నమోదు నమోదు చేసిన పరిశోధన ప్రారంభించిన సిద్దిపేట టూ టౌన్ పోలీసులు.

ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ కార్యకర్తలు కొంతమంది ఎలాంటి పర్మిషన్ లేకుండా ర్యాలీ తీయడానికి వెళ్ళుచుండగా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులను నెట్టివేసి ప్రజా సంధికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన సామల భాస్కర్, అరవింద్ రెడ్డి, శ్రవణ్ కుమార్, పెర్క బాబు మరి కొంతమంది కార్యకర్తలపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.

శనివారం రోజు ఉదయం 11 గంటలకు బిజేఆర్ చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వెళ్లే రోడ్డులో ఫుటోవర్ బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీని చింపి వేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది.

ముస్తాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీ ని చింపివేసిన సంఘటనలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది.

శనివారం రోజు ఉదయం 11 గంటలకు బీజేఆర్ చౌరస్తా పొన్నాల వెళ్లే రోడ్డులో ప్లెక్సీ చింపడానికి వెళుతున్న కురుమ నరేష్, బెల్లంకొండ వెంకట్ మరి కొంతమంది కార్యకర్తలు విధి నిర్వహణలో ఉన్న చిన్నకోడూర్ ఎస్ఐ బాల కృష్ణ, మరియు సిబ్బంది ప్లెక్సీ చింపవద్దని అడ్డుకోవడానికి ప్రయత్నించగా వారిని నెట్టు వేసి విధి నిర్వహణకు ఆటంకపరిచి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినందుకు 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

శనివారం రోజు ఉదయం 11:30 గంటలకు బిజేఆర్ చౌరస్తా పొన్నాల రోడ్డులో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీ ని కంకటి నవీన్ గౌడ్, సంధ్య బోయిన శ్రీకాంత్ యాదవ్ మరి కొంతమంది కలసి ప్లెక్సీ చింపినారని కాంగ్రెస్ కార్యకర్తలు దరఖాస్తు ఇవ్వగా త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ప్రజాశాంతికి భంగం కలిగించే మరియు చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇరు పార్టీల కార్యకర్తలు నాయకులు సమన్వయం పాటించాలని సూచించారు.

# జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసినందుకు వెంటనే శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యాచారంలో ఎంతోమంది ఉన్నా సిబిఐ తో చేసిన విచారించి త్వరగా తేల్చాలని కోరారు కేంద్ర ప్రభుత్వం దేశంలో కుల గణాలు చేయాలని అదేవిధంగా దేశ ప్రజలకు మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని రైతు ఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దేశంలో మతసమ్మరసం కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి కోరారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ సమగ్రంగా చేయాలని రుణమాఫీ కాని వాళ్లకు విచారించి రుణమాఫీకి అర్హులుగా ప్రకటించి వాళ్ళ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 26 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి వీటిలో 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి మిగతావి చేయలేదు అదేవిధంగా జూరాల ప్రాజెక్టుకు సంబంధించి తొమ్మిది టీఎంసీలు సామర్థ్యం గల ప్రాజెక్టులు ఇప్పుడు వాటిలో మట్టి పేరుకుపోయి ఆరు టీఎంసీలు మాత్రమే నీటి నిలువ ఉందని తెలిపారు ప్రభుత్వం వెంటనే పూడిక తీసివేతకు ప్లాను ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేష్ ఆర్ఎన్ రమేష్ అజయ్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఆంజనేయులు ఆశయాలు కొనసాగిద్దాం

**- ఘనంగా 32 వ వర్ధంతి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా మండల కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం పార్టీ నాయకులు తదితరులు కామ్రేడ్ ఆంజనేయులుకు 32వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ కామ్రేడ్ ఆంజనేయుల ఆశయాలు కొనసాగించాలని పుడాలి

జనికి వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ఆర్ఎన్ రమేష్ వెంకటేష్ అజయ్ బుచ్చన్న నరసింహ వెంకటేష్ వెంకటేష్ రఘు విజ్ఞానం తదితరులు పాల్గొన్నారు

# అబద్దపు ,ప్రచారాలతో హరీష్ రావు డ్రామాలు

**-సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోము.**

**-హరీష్ రావు దిష్టి బొమ్మ నోటిలో ఫినాయిల్ తో కడిగి,దగ్ధం.**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్.**



**అక్షర విజేత సిద్దిపేట** : అసత్యపు ,అబద్దపు మాటలు చెప్పుతూ ,నోరు ఉంది కదని ఇష్టమొచ్చినట్లు మీడియా ముందు మాట్లాడుతూ డ్రామాలాడుతున్నడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో హరీష్ రావు దిష్టిబొమ్మ నోటిలో ఫినాయిల్ తో కడిగి,ఇకనైనా అబద్దపు మాటలు మాట్లాడద్దని,మారాలని హితువు పలికారు .అనంతరం హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు .

ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన హరీష్ రావు రాజీనామా చేయకుండా డ్రామాలాడుతూ ,సీఎం పై అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పి,ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 లోపు అరుహులైన రైతులందరికీ రుణమాఫి చేశారన్నారు హరీష్ రావు కల్లబొల్లి మాటలతో కాలమెల్లదీస్తు ,ప్రభుత్వం పై తప్పుడు ,అబద్దపు ఆరోపణలు చేస్తూ కాలమెల్లదీస్తు మీడియాలో కనబడుటకు కాంగ్రెస్ ప్రభుత్వం పై సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నడని మండిపడ్డారు . ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ఎన్ని డ్రామాలాడిన ,ఎన్ని అబద్దపు ప్రచారాలు చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరన్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఏ జిల్లాకు పోతే ఆ జిల్లాకే కాళేశ్వరం నీటి తొలి ఫలితం దక్కుతుందని ,ఏ నియోజకవర్గంలో మీటింగ్ పెట్టిన ఆ నియోజకవర్గానికే కాళేశ్వరం నీటి తొలి ఫలితం దక్కుతుందని చెప్పిన అబద్దపు మాటలను ప్రజలను వంచించిన విషయం ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు .

హరీష్ రావు మాట్లాడితే ప్రజలు నమ్మే స్థితిలో. ప్రజలు లేరన్నారు .హరీష్ రావు ఓ అబద్దపు రావు ల చెరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేసారు .ఇంకో సారి సీఎం పై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ,నియోజకవర్గంలో ఎక్కడ కూడా తిరుగనియామని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ,రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్వేయంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఇతర మంత్రులు పనిచేస్తున్నారన్నారు .

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదన్నారు.హరీష్ రావు ప్రజలకు చేసింది ఏమి లేదని ,రాజీనామా చేస్తే తప్పకుండ ప్రజలు ఓడకొడుతారని ,కాంగ్రెస్ జెండా



ఎగురవేయడం కాయం అని ధీమా వ్యక్తం చేసారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్,ఉపాధ్యక్షులు పర్శరాం ,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు ,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరి నరసయ్య ,మండల్ అధ్యక్షుడు జయంత్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ ,యూత్ కాంగ్రెస్ మండల్ కాంటెస్టెడ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ యాదవ్ ,ఎస్సి సెల్ మండల్ కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ ,మైనారిటీ మండల అధ్యక్షుడు పాషా ,మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.యూసుఫ్ ,ఫిషర్ మెన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ ,గ్రామా శాఖ అధ్యక్షులు మందపల్లి సంపత్ ,వెంకటయ్య ,నక్క రాజు ,బత్తుల మల్లేష్ ,దామోదర్ రెడ్డి ,బర్ల స్వామి ,తాళ్ల రాజు గౌడ్ ,గొరిమిళ్ళ మహేష్ ,కొమ్ము రాజు ,ఎల్లయ్య ,జక్కుల నాగరాజ్ ,కొమ్మరాజుల స్వామి ,రమేష్ ,గణేష్ ,ఇరుమళ్ల ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు

# తప్పులు లేకుండా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా తప్పులు లేకుండా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టారోల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో ఎస్.ఎస్.ఆర్ పై సమీక్ష నిర్వహించారు.ఎలక్టరల్ రోల్ లో తప్పులు లేకుండా తయారు చేసేందుకు బి.ఎల్. ఒ లు ఇంటింటికీ వెళ్లి విచారణ చేయాలని, అందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. చనిపోయిన ఎలక్టర్లు, శిఫ్టింగ్ అయిన ఓటర్ల ను జాబితా నుండి తొలగించి కొత్త ఓటర్లను జాబితాలో చేర్పించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. బి.ఎల్. ఒ లు ఇంటింటి సర్వే రిజిస్టర్ నిర్వహిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు అప్లోడ్ చేయాలని సూచించారు. 1-1-2007 కంటే ముందు పుట్టిన యువత ఓటరు జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కాన్ఫరెన్స్ అనంతరం తహాశీల్దార్లు, ఆర్డీఓ తో సమావేశం నిర్వహించి ఓటరు జాబితా రూపొందించడం పై అవగాహన కల్పించారు. ఏ. ఈ.ఆర్. ఒలు ఎలక్టరల్ రోల్ మాన్యుల్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదవాలని, అందులో ఉన్న నిబంధనలు ఆకళింపు చేసుకుంటే తమ బాధ్యతలు సులువుగా నిర్వర్తించవచ్చన్నారు. ఎలక్టర్ కు, ఓటరు కు ఉన్న తేడా ఏంటి, పార్ట్ అంటే ఏంటి పోలింగ్ స్టేషన్ అంటే ఏమిటి, ఏ. ఈ.ఆర్ ఓ బాధ్యతలు ఎంటి రిటర్నింగ్ అధికారి బాధ్యతలు ఎంటి అనే వివరాలు స్పష్టంగా తెలియజేశారు. ఫారం 6 ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు, ఫారం 7 ఎవరెవరు దరఖాస్తు చేయొచ్చు, ఫారం 8 ఎందుకు దరఖాస్తు చేసుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించారు. ఫోటోలు ఇలాంటివి అప్లోడ్ చేయాలి విషయాలతో పాటు ఫారం 6,7,8 లో ఉన్న అంశాలను ఒక్కొక్కటిగా విడమరచి వివరించారు.

రెండు మూడు రోజుల్లో బి.ఎల్.ఒ లకు బి.ఎల్. ఒ సూపర్వైజర్లకు వారి బాధ్యతలను తెలియజేస్తూ శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బి.ఎల్. ఒ రోజుకు ఇరవై ఇళ్ళు సందర్శించి విచారణ చేయాలని సూచించారు. బి ఎల్. ఒ లకు ఏలక్టరల్ రోల్ తో పాటు పోలింగ్ స్టేషన్ పార్ట్ కలర్ జీరాక్స్ కాపీ ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు ఫారంలో ఎలక్టర్ పూర్తి చిరునామా ఉండే విధంగ చూసుకోవాలన్నారు.ఎలక్టరల్ రోల్ లో 20 సంవత్సరాల కాలంలో ఏదైనా ఎన్నికల్లో పోటీ చేసిన ఎలక్టర్, ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టుల పేర్లు ఎలక్టరల్ రోల్ లో మార్క్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయస్తం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి పట్టణంలో పీర్లగుట్ట 7 వ వార్డుకు చెందిన గొల్ల పెద్ద నరసింహ మరియు గాంధీనగర్ 20వ వార్డు చెందిన మహమూద్ షాకీర్( బిళ్ళక్) మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మరియు కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ గారు, కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆర్ బి రవి సాగర్ అందరు కలిసి మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు

# మృతుని కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు, శనివారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన లంకె అన్నవరం ఇటీవల కృష్ణానది లో జరిగిన పడవ ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతికి సంభందించి రాష్ట్రప్రభుత్వం నుంచి రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం




**అక్షర విజేత సిద్దిపేట** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించినవన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణానికి చెందిన పవన్ అనే వ్యక్తి సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా . ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సి ఈ ఐ ఆర్ గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడరు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట 1టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.

# మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలి



**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి** :మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలని ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపర్డెంట్ జి. శైలజ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ కలకత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి మానవహారంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మహిళా ఉద్యోగులపై జరుగుతున్న ఇలాంటి దాడులను పునరావతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మైమున, సౌమ్య,రమేష్,హారిక,ఇతిహాస్, శ్రీలక్ష్మి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి.యం రిలీఫ్ ఫండ్
# పేదల పాలిట వరం



**అక్షర విజేత: నర్సింహులపేట** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం మండలంలోని ఆయ గ్రామాల బాధితులకు, మరియు అందు బాటులో లేని బాధితుల యొక్క చెక్కులను ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులకు 28 చెక్కులను తన స్వగృహం నందు జినుకల రమేష్ అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం తొమ్మిది లక్షల 58 వేల రూపాయలు నర్సింహుల పేట మండలానికి వచ్చినట్టు వారు వెల్లడించారు. పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ ఒక వరమని వారన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలవద్దకు నేరుగావెళ్లి ప్రభుత్వం వారు అందించేప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజల వద్దకే చేర్చా లని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు రామకృష్ణ మధు ఉప్పలయ్య ఐలయ్య బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న, దోమల యాదగిరి శంకర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నేతలు పొన్నం శ్రీకాంత్, ఉపేందర్ గౌడ్, నాగరాజు కాస యాకన్న రేఖా అనిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# కోసిగి లో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి**

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని రాజకీయ పార్టీలకు అతీతంగా వెంటనే కఠిన చర్యలు తీసుకొని జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు.కోసిగి ఎస్సై సతీష్ కుమార్ అలాగే ఉత్తమ డాక్టర్ గా అవార్డు పొందిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ కుమార్ కు డాక్టర్ రజితకు స్టాఫ్ ఆఫీసర్ రాఘవేంద్రకు పూలమాల శాలువాలతో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఘనంగా సన్మానించారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్,తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరామ్,సహాయ కార్యదర్శి రాజేష్ ,మండల అధ్యక్షులు షబ్బీర్ లకు పూలమాల శాలువాలతో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతలు,గర్భిణీలకు పండ్లు, పాలు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ఆవరణంలో ఉన్న అనాధలకు, భిక్షాటకులకు పండ్లు, బ్రెడ్లు,పాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు కర్రెప్ప,జీవన్,ప్రవీణ్, లక్ష్మన్న, యూసఫ్,సతీష్,మహమ్మద్, మధు,డిఎస్పి బాబు లు హాజరయ్యారు.గిరిజన వసతి గృహం లో వసతి కరువు

# యువ జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే
# పోరాట చరిత్రను అధ్యయం చేయాలి

**-ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినందనీయం**

**-ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-ముఖ్య అతిథులుగా హాజరైన, తహశీల్దార్ హెస్సేన్, అర్బన్ సీఐ రమేష్**

**-యూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకులు**



**అక్షర విజేత చిలకలూరిపేట** చిలకలూరిపేట: కలం యోధులకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాటాలు చేసే ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని పలువురు కొనియాడారు. పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముందుగా ఎన్ఆర్టీ సెంటర్లో ఏపీడబ్ల్యూజే జండాను సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని తెలిపారు. పాత్రికేయులకు ఏ సమస్య వచ్చిన సరే నేనున్నానంటూ మనకు హామీ ఇచ్చే ఏకైక యూనియన్ ఏపీయుడబ్ల్యూజే అని వివరించారు. ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా జర్నలిస్టులకు శు భాకాంక్షలు తెలిపారు.

**సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమం...**
**తహశీల్దార్ హెస్సేన్, అర్బన్సీఐ రమేష్**

అనంతరం ప్రశాంతి వృద్ధుల ఆశ్రమం లో జరిగిన అన్నదాన కార్యక్రమం లో తహసీల్దార్ షేక్ హుస్సేన్.అర్బన్ సీఐ రమేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విలేకర్లు సమాజంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని, సమాజంలో ప్రజలను చైతన్యం చేసేది విలేకర్లు అని తెలిపారు. యూనియన్ ఆవిర్బావ దినోత్సంం సందర్బంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా పట్టణంలోని మార్కెట్ ప్రాంతం లోని గాంధీ పార్కు లో ప్రెస్ క్లబ్ సభ్యులు తో కలసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుంజి వీరాంజనేయులు వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనదైన శైలిలో పేదలకు సేవా కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమన్నారు.

**ప్రతి జర్నలిస్టుకు యూనియన్ అండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అడపా అశోక్ కుమార్, షేక్ దరియావలి**

ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి సభ్యులతో కలసి దింతెనపాడు ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు,ప్యాడ్ లు, పెన్సిల్, జామింట్రి బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్స్, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టుకు అండగా నిలబడే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని తెలిపారు. విలేకర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ఘనత యూనియన్కే దక్కుతుందన్నారు. ఎక్కడ ఏ విలేకరిగా సమస్య వచ్చినా యూనియన్ బాసటా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాడుతుందన్నారు. యువ జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే పోరాట చరిత్రను అధ్యయం చేయాలని, సంఘ నాయకుల పోరాటాలో స్ఫూర్తి పోందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి సాతులూరి కోటేశ్వరరావు( బెంజిమెన్), ఉపాధ్యక్షులు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ నాదెండ్ల సుందర్ బాబు, సభ్యులు పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, కొండపాటిరమేష్, బండారు పెద్ద వీరయ్య, పొన్నూరు శివ, షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, మహమ్మద్ మాలిక్, సాధిక్, బషీర్, కరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:-** మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించినవీరుడు,భావితరాలకు తెలిసే విధంగా పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో లిఖించాలి గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజును సెలువుదినంగా ప్రకటించాలి. తొరూరు గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి శనివారం గోపా మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా మండలం లోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగించాలని ఆయన ఆశయ సాధనకు బహుజనున్నంత ఏకమై రాజ్యాధికారం దిశగా గౌడ సోదరులందరూ ఎదగాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై పెట్టాలని జనగాం జిల్లాలో పుట్టిన పాపన్న గౌడ్ జిల్లాకు పాపన్న గౌడ్ జిల్లా గా పేరు మార్చాలని కోరినారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 12 మంది కి 22.000/- రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 12, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి ? 22,000/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# “రక్షా బంధన్ ” తో దేశానికి రక్ష



**అక్షర విజేత మరిపెడ:-** నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరుకలసి రక్షాబంధన్ వేడుకలలో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సంధర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు గారు మాట్లాడుతు రక్షాబంధన్ ఆత్మీయ, అనురాగాలకి ప్రతీక అని, ఒకరి కొకరు రక్షగా ఉండి, అందరు కలసి ఈ దేశానికి రక్షగా నిలబడాలని, పాఠశాలలో ఈ విధమైన వేడుకలు జరుపడం వల్ల విద్యార్థుల మధ్య సోదరభావం పెంపొంది తద్వారా విశ్వ మానవ సౌభ్రాతృత్వం సిద్దిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయ బృందం నందిగామ జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, మంజుశ్రీ, పద్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కలకత్తా ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ లో డాక్టర్ హత్యాచారం హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

**-నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఆధ్వర్యంలో శంషాబాద్ బస్టాండ్ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్స్ అసోసియేషన్**

**-డ్రగ్స్ గంజాయి మద్యం వల్లనే అమ్మాయిలపై దాడులు జరుగుతున్నాయి.**

**-ప్రభుత్వం విదేశాల్లో లాగా కఠినమైన చట్టాలు ఏర్పాటు చేసి నిందితులను తక్షణ శిక్షలు పడేలా చట్టాలు తేవాల్ని**



**అక్షర విజేత రాజేంద్రనగర్** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం రోజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కలకత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్లో పనిచేస్తున్న డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్యకు వ్యతిరేకంగా శంషాబాద్ లో అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు సిబ్బంది నిరసనకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం రోజు దాదాపు 1000వెయ్యిమంది డాక్టర్ సిబ్బందితో శంషాబాద్ లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు సిబ్బంది బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై గాల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించరు.అనంతరం అక్కడి నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి సేవ్ డాక్టర్ సేవ్ సొసైటీ జస్టిస్ ఫర్ కలకత్తా రేప్ అండ్ మర్డర్ విక్టిమ్ అనే స్లోగన్ తో నినాదాలు చేస్తూ శంషాబాద్ డిసిపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం డిసిపి రాజేష్ కి వినతి పత్రాన్ని అందజేసిన డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు. అనంతరం డాక్టర్స్ మాట్లాడుతూ దేశంలో డ్రగ్స్ గంజాయి మద్యం వల్ల అమ్మాయిల పట్ల ఇలాంటి దుశ్చర్యలు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే మద్యాన్ని గంజాయి డ్రగ్స్ ని కట్టడి చేయాలని లేని పక్షంలో ఇలాంటి దాడులు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని మహిళలు ఉద్యోగాలు చేసుకోవాలంటే కూడా భయపడుతున్నారని ఆసుపత్రులలో నైట్ డ్యూటీ చేసే డాక్టర్స్ కి సిబ్బందికి ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు. దీంతోపాటు చట్టాలు కూడా ఇతర దేశాలలో అలాగా కఠినంగా అమలు చేస్తే ఇలాంటి చర్యలకు పాల్పడాలంటే నిందితులు భయపడాలనీ అప్పుడైతేనే ఇలాంటి దుర్ఘటనలు తగ్గుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాలేజీల వద్ద స్కూల్స్ వద్ద డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని దీనికి తోడు సోషల్ మీడియాలో యూట్యూబ్లో ప్రోన్ వీడియోలు విపరీతంగా దర్శనమిస్తున్నాయని వీటివల్ల యువత పూర్తిగా చెడు దారిన పడుతున్నారని అధికారులు యూట్యూబ్ లో ప్రోన్ వీడియోల పైన తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్స్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శంషాబాద్ లో రూరల్ మరియు ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళలకు ఎలాంటి సమస్య ఎదురైన తమ పోలీసులకు కానీ 100 నెంబర్కు కానీ ఫోన్ చేస్తే ఐదు నిమిషాల్లో మీకు అందుబాటులోకి వచ్చి నీకు అండగా ఉంటామని డాక్టర్లకు హామీ ఇచ్చారు. ఈ ర్యాలీలో డాక్టర్ ప్రేమ్ రాజ్. రామయ్య హాస్పిటల్ డాక్టర్ అమరేందర్ రెడ్డి. ట్రైడెంట్ హాస్పిటల్ డాక్టర్ సత్యం యాదవ్, శ్రీనివాస్ హాస్పిటల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఉషా రెడ్డి. లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ స్మిత రామ్ రాజ్, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్స్,ఆర్కాన్ హాస్పిటల్ డాక్టర్స్. ఫ్లూటస్ హాస్పిటల్ డాక్టర్స్, దేవి హాస్పిటల్ డాక్టర్ వసంత లక్ష్మి,ఈషా హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుంకి రమేష్



**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :** మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మజీద్ పూర్ గ్రామానికి చెందిన తుంకి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మజీద్ పూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సరసం అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మలక్ పేట్ గ్రామానికి చెందిన చట్లపల్లి నరసింగరావులను నియమించినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై శంకర్ గౌడ్ తెలిపారు. శనివారం నియామక పత్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ... పార్టీ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు, తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. మండల పార్టీ నాయకులుకు ప్రత్యేక కృతృతలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏళ్ల.మల్లేష్ ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తుంకి బిక్షపతి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అబ్బగోని భాస్కర్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కోడూరి నర్మద, నాయకులు టి.స్వామి, చాట్లపల్లి సంతోష్, గిర్మాపూర్ నరసింగరావు, టి.లక్ష్మయ్య, కూడుముల వెంకటేష్, టి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల దోపిడీ దొంగల ముఠాలను అరెస్టులు చేయండి : ఎస్ ఎఫ్ ఐ

**-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (సర్కార్ ప్రతినిధి) :**

**- ఇంజనీరింగ్ కళాశాలల అక్రమ డొనేషన్లల దందాపై విచారణ జరిపించి నష్టపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**-ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ పేరుతో 14 లక్షల నుండి 20 లక్షల వరకు దోపిడీ చేసిన ఇంజనీరింగ్ కళాశాలల యజమానులకు వెంటనే అరెస్టు చేసి విద్యార్థులందరికీ అడ్మిషన్లు ఇచ్చి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ రాథోడ్ సంతోష్ డిమాండ్**



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :** ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ పేరుతో 14 లక్షల నుండి 20 లక్షల వరకు దోపిడీ చేసిన ఇంజనీరింగ్ కళాశాలల యజమానులకు వెంటనే అరెస్టు చేసి విద్యార్థులందరికీ అడ్మిషన్లు ఇచ్చి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... ఇంజినీరింగ్ కళాశాలలో డొనేషన్లు పేరుతో కోట్ల రూపాయలు తీసుకొని మోసం చేసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐగా కోరారు విద్యార్థుల నుంచి ఒక్కొక్కరు నుండి 14 లక్షల నుండి 20 లక్షల వరకు అక్రమ డొనేషన్ల పేరుతో ఎలాంటి రసీదులు లేకుండా ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యం వసూలు చేసింది కళాశాలలకు కేవలం ఇంటెక్ తీసుకోవడానికి అవకాశనీ మించి అడ్మిషన్లను తీసుకున్నారు బి కేటగిరి సీట్ల నోటిఫికేషన్ రాకముందే విద్యార్థుల దగ్గర అక్రమ పద్ధతిలో డొనేషన్ వసూలు చేసి సీట్లు ఇస్తామని యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చింది మూడవ పేజీ కౌన్సిలింగ్ చివరి రోజు విద్యార్థులకు సీట్లను ఎలా చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యలకు నిలదీయడంతో చేసేదేమీ లేక సీట్లు ఇవ్వలేమని చేతులెత్తేశారు. పైగా ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని తప్పుడు పద్ధతిలో సీట్లు లేవని కావాలంటే డబ్బులు ఇస్తామని బెదిరింపులకు దిగారు. అన్యాయంగా నష్టపోయిన విద్యార్థులు బీటెక్ చదవాలనుకుంటున్న వారి కళ కలగానే మిగిలిన అవకాశం ఉంది. తక్షణమే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి తల్లిదండ్రులను మోసం చేసిన కాలేజీలు చీటింగ్ కేసు నమోదు చేయాలని నల్లధనాన్ని వసూలు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా చట్టాన్ని ఉల్లంఘించిన కేసులో అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు న్యాయం చేయకుంటే డబ్బులు తీసుకున్న విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరిస్తుంది. ఈ అంశంపై ఉన్నత విద్యా మండలి జోక్యం చేసుకొని కళాశాలలో సీట్ల దందాపై డొనేషన్ల పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోకపోతే ఉన్నత విద్యా మండలి సైతం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# దేశానికి, హిందూ ధర్మానికి రక్షకులుగా నిలుద్దాం

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నేటి సమాజంలో హిందూ సాంప్రదాయ విలువలకు విఘాతం కలిగించే విదేశీ విష సంస్కృతి అనే మహమ్మారిని తరిమికొట్టేందుకు హిందూ లోకమంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆయన రక్షాబంధన్ సందేశాన్నిచ్చారు. ఒక్క హిందువు మతం మారినా నీవు నీ స్వంత సోదరున్ని కోల్పోవడమేనని, అలాగే ఒక్క శత్రువు పెరిగాడని గుర్తుంచుకోవాలన్నారు. కాబట్టి హిందూ సోదరులంతా భారతదేశాన్ని హిందూ దేశంగా కాపాడుకోవడం కోసం క్రైస్తవ మతం మార్పిడి అనే మహమ్మారి వ్యాధి నుండి సోదరా హిందూ సమాజాన్ని రక్షించుకోవడానికి దీక్ష వహించాలని నీవు నాకు రక్ష-నేను నీకు రక్ష మనం మన పవిత్ర హిందూ ధర్మానికి, హిందూ సమాజానికి, హిందూ దేశానికి రక్షకులుగా నిలవాలనీ, వాటి రక్షణలోనే మనందరి సామరస్య పూర్వకమైన సహజీవనం ఇమిడి ఉన్నదని, అందులోనే మనమందరం సుఖశాంతులతో జీవించగలుగుతాం అనే దివ్య సందేశంతో మనం రక్షలు కట్టుకోవాలని హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. పుణ్యభూమి మన భారతదేశంను, మోక్షదాయి మన హిందూ ధర్మమును, సోదర హిందూ సమాజమును రక్షించుకొనుటకు మేము ప్రతిన బూనుచున్నామని, దేశంను, ధర్మంను, సమాజంను కాపాడుట దైవ కార్యముగా భావించి దీక్ష వహించాలని..మేము స్వీకరించిన ఈ కార్యంలో విజయం సాధించుటకై ఆ భగవంతుడు ఆశీర్వదించాలని సంకల్పించుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీ, విద్యార్థులలో సోదరీ-సోదరా భావాన్ని పెంపొందించేందుకు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించాలని, ఐకమత్యంతో దేశ సమైక్యతను చాటి..అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా..భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవల బంద్..!

-వైద్యురాలిని చంపిన వారిని ఎన్ కౌంటర్ చేయండి

- షాద్ నగర్ లో నిరసన సెగ..

- ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన

- షాద్ నగర్ పట్టణంలో వైద్యుల భారీ ర్యాలీ, ధర్నా







**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** కోల్‌కతాలో ఘటనలో జూనియర్ వైద్యురాలిని అత్యంత వాసవికంగా చంపిన నరరూప హంతకులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్ చేయాలని వైద్య యంత్రాంగం డిమాండ్ చేస్తుంది. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది.దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యులు తదితర సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.పట్టణంలో కోల్ కతా ఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య సిబ్బందితో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ.. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే..తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదించారు. మరోవైపు వైద్యుల పిలుపుకు అతీతంగా విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల నాయకులు ఆందోళన హాజరయ్యారు. వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలనీ కోరారు. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారనీ గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవనీ తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపిస్తుందని నిందితులను దిశా తరహా ఎన్ కౌంటర్ జరపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారనీ మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయనీ కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై వైద్యులు నిరసన భారీ స్థాయిలో వ్యక్తం చేశారు..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ బి. సౌజన్య



**అక్షర విజేత అదిలాబాద్:** అదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గత మూడు వారాల నుండి వర్షాకాలంలో సీజన్ లలో వచ్చే టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వ్యాధుల దృష్ట్యా విద్యార్థుల యొక్క రక్త నమూనాలను సేకరించి అంకోలి పి హెచ్ సి డాక్టర్ డి. సౌజన్య ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులు బట్టి ఎప్పటికప్పుడు రక్త నమూనాలు సేకరించి వారి రిపోర్టుల ఆధారంగా వారికి వైద్యం అందించడం జరుగుతుంది. ఇప్పటివరకు నిర్వహించిన మలేరియా టైఫాయిడ్ టెస్టులలో అన్ని కూడా జీరో నెగిటివ్ వచ్చాయి, మరియు నాలుగు డెంగ్యూ పాజిటివ్ కేసులు రాగా అందులో కూడా రిమ్స్ ఆసుపత్రి లో అడ్మిట్ అయి నాలుగు కూడా నయమైనట్టు పాఠశాల ఏఎన్ఎం లు సుశీల ,విజయలక్ష్మి తెలిపారు. ముఖ్యంగా వ్యాధులు సోకాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు టాయిలెట్స్ డార్మెంటరీ తరగతి గదులు శానిటైజ్ చేసుకోవాలని ,పిల్లలకు అందించాలని ప్రిన్సిపాల్ కు సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్ సౌజన్య, బ్రీడింగ్ చెక్కర్స్ ఆర్ పరశురాం, రాహుల్, ఆశ వర్కర్స్ జ్యోతి, సుమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కాండే వైస్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ ,హరి రామ్ ఏ ఎన్ ఎమ్ లు సుశీల , విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్ దావాఖానాలు.

-వైద్యం కోసం వస్తే ఇక అంతేనా?

-వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల నిరసన..

-బాధితులకు అండగా ఉండాల్సిన వాళ్లే అస్పత్రి వర్గాలకు తోడుగా ఉంటారా?

-పట్టణంలోని హ్యాపీ ఆసుపత్రిలో ఘటన.

-ఏక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన యువకుడుగా గుర్తింపు.

-దుమ్మెత్తి పోస్తున్న సామాన్య ప్రజలు,బంధువులు.





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఈ మధ్యన ఎక్కడ చూసిన,విన్నా గాని ఆసుపత్రులలో వ్యక్తులు మరణించిన ఘటనలు, సంఘటనలు కోకొల్లులో జరుగుతున్నాయి..రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హ్యాపీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. దీంతో వైద్యుని నిర్లక్ష్యం వల్లే చనిపోయడని మృతుని బంధువులు ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసనకు దిగారు.మృతుని తండ్రి,బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఏక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన బంటు మహేష్ (25) అనే యువకుడు గత రెండు రోజుల కిందట గ్రామం నుండి షాద్ నగర్ కు బైక్ మీద వస్తుండగా అదుపుతప్పి కింద పడటంతో తలకు గాయమైందని,అది రాత్రి సమయం కావడం వలన ఎవరు గమనించలేక పోవడంతో,నిన్న గురువారం ఉదయం 6 గంటల సమయంలో వాకింగ్ కోసం వెళ్లిన వ్యక్తులు గమనించి,సమాచారం ఇవ్వగా,అబులెన్స్ లో షాద్ నగర్ పట్టణంలో హ్యాపీ హాస్పిటల్ ( పాత సిద్ధార్థ)
లో మహేష్ వాళ్ళ అన్న సురేష్ (ఆర్.ఎంపీ)తెలిసిన వాళ్ళ సలహాతో జాయిన్ చేశారు.ఉదయం 6-7ల మధ్య చనిపోయాడని వైద్యులు తెలపడంతో అందరూ కంగుతిన్నారు..సురేష్ ముందుగానే జాయిన్ చేసే ముందు, ఒకటికి రెండు సార్లు చెప్పాడు,పేషెంట్ కోమాలో ఉన్నాడు,మీకు చేతనైతేనే 9చేర్చుకోండని లేదంటే హైదరాబాద్ వెళ్తాము అని చెప్పామన్నారు.ఇందుకు హాస్పిటల్ వాళ్ళు ఏం కాదు చూసుకుంటాం అని ఆస్పత్రిలో చేర్చుకున్నారని తెలిపారు. సరైన వైద్యం చేయలేనో లేక ఆ యువకుడికి ఆయుష్షు తీరిందో,లేక సరైన వైద్యులు లేకనో గాని ఎట్టకేలకు ఉదయం(శుక్రవారం)6,7 మధ్య టైంలో మహేష్ చనిపోయారని వైద్యులు తెలిపారని బాధితుని బంధువులు,కుటుంబ సభ్యులు వాపోయారు.అయితే ఇంత జరిగినా,జరుగుతున్నా గాని స్థానిక వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు గాని,నాయకుల గానీ ఈ విషయం తెలియకపోవడం శోచనీయం..మరి దీనిపై ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి...

# ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మహాధర్నా

### -ఏబీవీపీ మండల అధ్యక్షుడు యలమల గోపీచంద్



**అక్షరవిజేత,దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నగరంలో ఉన్నటువంటి పలు కళాశాలల విద్యార్థులతో కలకత్తా లో జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్య చేసిన నిందితులని ఉరితీయాలని భారీ ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జి కర్ మెడికల్ విద్యార్థి మౌమిత అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడు సంజయ్ ని కఠినంగా శిక్షించాలని ఆ అత్యాచారంలో పలుబడ్డ ప్రతి ఒక్కరిని ఉరితీయాలని మరియు ఆ యొక్క వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒక మహిళ అయి ఉండి ఈ యొక్క బెంగాలీ రాష్ట్రంలో గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్న మహిళలకు ఇలాంటి రక్షణ లేకుండా ప్రవర్తిస్తున్న ఈ యొక్క జూనియర్ డాక్టర్ కేసులో రాజకీయ నాయకులు పాత్ర ఉందని ఆరోపణలు కనిపిస్తున్నాయి మరియు ఆ కేసుని పట్టించుకోకుండా తప్పుదారులు పట్టిస్తున్న ఆ యొక్క రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని తెలియజేశారు.

అలానే ఆ యొక్క కాలేజీలో అత్యాచారం హత్య జరిగిన స్థలంలో ఎవిడెన్స్ నీ కప్పిపుచ్చే విధంగా ఆ యొక్క కళాశాల ప్రిన్సిపల్ గుడిని దర్శనం చేయడం నిన్న జరిగిన స్వచ్ఛందంగా కొంతమంది డాక్టర్స్ నిరసన కార్యక్రమం సమయంలో కొంతమంది గుండాలని అందులో ఉంచి ఆ యొక్క పూర్తిగా ధ్వంసం చేసిన పరిస్థితి మనకు కనిపిస్తుంది. ఈ యొక్క కేసులో రాజకీయ పాత్ర పెద్దపెద్ద వ్యక్తుల పేర్లు ఉన్నాయని కేసును ముందుకు పోకుండా ఆపే కుట్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ యొక్క నిందితులని కఠినంగా ఉరితీసి జూనియర్ డాక్టర్ మౌనిత జస్టిస్ చెయ్యాలని ఆమె కుటుంబాని ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈ యొక్క సమాజంలో ఇలా అత్యాచారం హత్యలు రోజుకు వేల సంఖ్యలో నమోదు అవుతున్నాయి అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఇప్పటికైనా ఈ యొక్క కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ మహిళలపై వాళ్ల సేఫ్టీ చట్టాలను ప్రవేశపెట్టి ఇలా చేసిన నిందితులని వెంటనే కఠినంగా ఉరితీయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ ఇంచార్జ్ అమితేష్ , నగర హాస్టల్ ఇన్చార్జ్ తులసి రామ్,శివశంకర్, హరీష్, లతీఫ్, విక్రమ్,శంకర్, వినయ్, అరవింద్ ,అనీల్ , విక్రమ్,తులసి,ప్రవీణ్, ఉమర్ ఫరూక్, ఆసిఫ్, అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల్ని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి

**అక్షర విజేత పటాన్చెరువు** ప్రభుత్వ భూములను కాపాడాలని అమీన్‌పూర్ మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, పటోళ్ల భాస్కర్ రెడ్డి తహసీల్దార్ రాధకు వినతిపత్రం అందజేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 783, 767 నంబర్లలో ప్రభుత్వ భూమిలో సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని కోరారు. బీరంగూడలో శంభునిగుడి స్థలం సర్వే నంబరు 783లో 20 గుంటలు, 767లోని 3 గుంటల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ రాధ స్పందిస్తూ.. ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీనిచ్చారు. ఆక్రమణలకు పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు. ప్రభుత్వ భూములపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు.



-సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి -మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, భాస్కర్ రెడ్డి -చర్యలు తీసుకుంటామన్న తహసీల్దార్ రాధ

# బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలి : ఉమ్మిడి వెంకట్రావు



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:ఏలేశ్వరం మండలంలోని జె.అన్నవరం గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ స్వగృహంలో స్వగృహంలో మండల అధ్యక్షుడు కూరాకుల రాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రతిపాడు నియోజకవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని, పార్టీని పార్టీని క్రమశిక్షణ,నిబద్ధతతో కూడిన వారు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టికి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం నియోజవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చేలా కార్యకర్తలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. రైతులందరూ కూడా వారు వేసిన పంటలను రైతు భరోసా కేంద్రాలలో ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రైతు సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మండల అధ్యక్షుడు కూరాకుల రాజ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా మండల కమిటీ సభ్యులందరూ కూడా సమావేశంలో విధిగా సమావేశాలకు తప్పక పాల్గొనాలని కమిటీ సభ్యులందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు కోట నూకరాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు ధర్మరాజు,మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరరావు,జంగారెడ్డి వీరభద్రరావు, కార్యవర్గ సభ్యులు గండేపల్లి శ్రీను, ఏనుగు సుబ్రహ్మణ్యం,తోట రామకృష్ణ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి






అక్షర విజేత కొండపాక వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా నగరంలో మౌభిత దేబినాథ్ అనే జూనియర్ డాక్టరను లైంగికంగా అనుభవించి ఆమెను హతమార్చిన ఘటనచాలా బాధాకరమైనఘటన దానిని నిరసిస్తూ వెలికట్ట ఎక్స్ రోడ్డులోని శ్రీకృప కాలేజ్ విద్యార్థులు ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొమ్ము భానుచందు ఆధ్వర్యంలో. శ్రీ కృప కాలేజీ నుండి వెలికట్ట టోల్గేట్ వరకు మరలా తిరిగి శ్రీ కృప కాలేజ్ వరకు ర్యాలీ తీయడం జరిగింది. మరియుఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొంచెం రవి, ఎన్ ఎస్ యుఐ కొండపాక మండల త్రినేష్ యాదవ్ ,కొండపాక మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్ తో కలసి ర్యాలీ తీయడం జరిగింది ర్యాలీలో విద్యార్థులు మరియు ఎన్ఎస్ఐ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నిందితులను వెంటనే ఉరితీయాలనీ డిమాండ్ చేశారు ఆమెకు న్యాయం జరిగే వరకూ మేము ఇలానే పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రేమ్,నాని, రవితేజ,శివ, రాకేష్,సన్నీ, ఆఫ్రిద్, విద్యార్థులు మరియు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుంది.

**-కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేల చిత్ర పటాలకు పాలబిషేకం**

**-పోమాల్ పల్లి తాజ మాజీ డిప్యూటి సర్పంచ్ అనుమగల్ల రమేష్**





అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో: కేశంపేట రూరల్:పొమాల్ పల్లి గ్రామ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ ,బుర్రి అశోక్ రెడ్డి, ముత్యాల్ రెడ్డి,శ్రీనివాసులు,బావండ్ల రాజు,బిమోజీ ,రమేష్ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రైతులు సంతోషంగా ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసోపేతమైన చరితాత్మకమైన నిర్ణయం తీసుకొని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షపాతి అయ్యారని తెలిపారు.బ్యాంకు అధికారుల వ్యవసాయ అధికారుల పొరపాటు వల్ల రుణమాఫీ జరగకపోతే అట్టి రైతులు వ్యవసాయ అధికారులు బ్యాంకు అధికారులను గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ కలిస్తే రుణమాపి పై క్లారిటీ ఇస్తారని రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జంగయ్య,రాజు,రమేష్,రఘుపతి ,రెడ్డి,తిరుమలయ్య,యాదయ్య,ఏలయ్య,చంద్రయ్య,చెనకేశవులు,అనిల్,మలయ్య గ్రామ ప్రజలు,పాల్గొన్నారు...

# గ్రామానికి గ్రంథాలయాలే ఆధునిక దేవాలయాలు

**హై కోర్టు అడ్వకేట్ యం విప్లవ కుమార్**



అక్షర విజేత మరిపెడ:- గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, పుస్తకం మనిషిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది అని అన్నారు హై కోర్టు అడ్వకేట్ విప్లవ కుమార్. అలాగే ప్రతీ విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవరుకోవాలని సూచించారు. చిల్లంచర్ల గ్రామంలో శనివారం జడ్పీఎస్ఎస్ హై స్కూల్ కు పూర్వ విద్యార్థి బద్ది గణేష్ రూ.20 వేల విలువైన లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ యాక్టివిస్ట్ విజయ్ మాట్లాడుతూ. మనిషిని ప్రగతి వైపు నడిపించేవి పుస్తకాలే అని, డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంద జయ ఉపాధ్యాయులు శ్రీనివాస్ కవిత, రవీంద్ర కుమార్ , ఆర్ యాకయ్య, సామ్సన్ సుధాకర్ ,కన్న భాస్కర్, ఎండి రహీమున్నీసా గ్రామ పెద్దలు మేకల కృష్ణ, గాదె వెంకట్ రెడ్డి, సిరాజ్, సందు అశోక్, మురళి, రాములు, అనిల్ , సందీప్ మహేష్,నరేష్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారానికి నిరసన తెలియజేసిన నర్సంపేట ఐఎంఏ డాక్టర్స్, వివిధ విద్యార్థి సంఘాలు




అక్షర విజేత నర్సంపేట/ కలకత్తా లో మహిళా డాక్టర్ పైన జరిగిన హత్యాచారం కి నిరసన తెలియజేస్తూ, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా బలమైన చట్టాలు తీసుకురావాలి అని, 24 గంటలు వైద్య సేవలు నిలిపిస్తున్నామని నర్సంపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ వి ఎం జేయుడు అన్నారు,కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఆస్పత్రులలో నైట్ డ్యూటీ చేసే డాక్టర్స్, సిబ్బందికి ప్రొటెక్షన్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థి ,ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర నిరసన వ్యక్తం చేసి.. ఆర్డిఓ కార్యాలయం వరకు ఐఎంఏ అసోసియేషన్ వారితో ర్యాలీ నిర్వహించడం జరిగిందిబి

బిలిఈ కార్యక్రమం లో, ఐఎంఈ అధ్యక్షులు డాక్టర్ జేయుడు, డాక్టర్ మనోజ్ లాల్, డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ భారతి, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ ఉజ్వల డాక్టర్ రామచందర్ ఐఎంఏ డాక్టర్లతోపాటు ఆసుపత్రి సిబ్బంది, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు కల్లేపెల్లి సురేష్, ఏ బి ఎస్ ఎఫ్, వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బి ఆర్ ఎస్ వి నర్సంపేట నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ భాస్కర్, పిడిఎసుయూ జిల్లా కార్యదర్శి నరేష్, బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు బి సీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో రక్షాబంధన్ సంబరాలు





అక్షర విజేత కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొండపాక యందు అన్నా చెల్లెల అనుబంధానికి, ప్రతికైన రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీ. బి. విఠల్ నాయక్ మాట్లాడుతూ, అన్నదమ్ములు చల్లగా ఉండాలని సోదరుని మనికట్టుపై సోదరికట్టే రక్షాబంధాలు అనురాగాల మొగ్గలు తొడిగి ఆప్యాయత కుసుమాలు వికసించి వాత్సల్య పరిమళాలు వెదజల్లుతాయి. నాకు నీవు రక్ష నీకు నేను రక్ష మనమందరం దేశానికి రక్ష, అంటూ పురాణ గాథల ఆధారంగా, రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కీ: శే: మోటపోతుల రాజమ్మ-రాజయ్య గౌడ్ దంపతుల స్మారకార్థం బెంచీల బహుకరణ



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన మోటపోతుల రాజయ్య గౌడ్ (96) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. రాజయ్య భార్య గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందింది. కాగా ఆ దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెల సంతానం కలదు. కుమార్తెల సంతానమైన కూతుర్లు భైరగాని శోభ-వెంకన్న గౌడ్, వేముల సునీత-మహేందర్ గౌడ్, పోశాల రాధిక-రంజిత్ గౌడ్, మెర్గు స్రవంతి-రాజు గౌడ్, పిల్లల సుకన్య-శ్రీను గౌడ్ లు అమ్మమ్మ, తాత అయిన కీ: శే: మోటపోతుల రాజమ్మ-రాజయ్య గౌడ్ స్మారకార్థం ఆయన దశ దిన కర్మ రోజున పోచంపల్లి గ్రామానికి బెంచీలను బహూకరించి..వారికి అమ్మమ్మ, తాతపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

### -దేవరకొండను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముదిగొండ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పిఏ పల్లి మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,అర్హులైన 60 మంది లబ్ధిదారులకు 17లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,



మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,కసిరెడ్డి నారాయణ రెడ్డి,రాజమ్మ నారాయణ,చంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి,శ్రీనివాస్, రామలింగం,సైదులు, అగ్బర్ పాండు నాయక్,దానయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లలకు ఆత్మరక్షణ అత్యవసరం



### -మాస్టర్ కోచ్ అహ్మద్ ఖాన్.

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి అమ్మాయి కుంగ్ ఫు, మార్షల్ ఆర్ట్స్ ఖచ్చితంగా నేర్చుకోవాలని కోరుతున్నారు న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ ).షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లో గల యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం వారానికి రెండు రోజులు కుంగ్ఫూ శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ అహ్మద్ ఖాన్(బ్రూస్ లీ)మాట్లాడుతూ,,విద్యార్థులకు ఆత్మరక్షణ కొరకు కరాటే, కుంగ్ఫూ విద్యలు చాలా ముఖ్యమైనవన్నారు. ఇలాంటి శిక్షణలో ప్రతి విద్యార్థికి కుంగ్ఫూ,కరాటే నేర్చుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆదిశగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేందర్,విద్యార్థులు పాల్గొన్నారు...

## నూతనంగా ఏర్పాటు చేసిన “బోనాలు” రెస్టారెంట్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటట్ రాగం నాగేందర్ యాదవ్



**అక్షరవిజేత శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోనీ గచ్చిబౌలి మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన “బోనాలు” రెస్టారెంట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రెస్టారెంట్ నిర్వాహకులను కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు. నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నదని ఇలాంటి రెస్టారెంట్ ల ఆవశ్యకత ఉందన్నారు. ప్రజలు తమ దైనిందిన జీవితంలో భాగంగా వారంలో ఒకసారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కు వస్తారని, వారిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన సేవలను కల్పించాలని అన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు కోటేష్ యాదవ్, జ్యోతి బాబు, సుబ్బరాజు గార్లు మాట్లాడుతూ..అన్నిరకాల వెజ్, నాన్ వెజ్ రుచికరమైన వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవంలో కృష్ణ రెడ్డి, నిర్వాహకుల బంధువులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కలకత్తాలో డాక్టర్ పై హత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి.
- పున:ర్జన్మను ఇస్తున్న డాక్టర్లను కాపాడుకోవాలి.
- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.
- వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి.
- లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్ నాయక్.



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ఈ నెల ఆగస్టు 9వ తారీఖున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగాంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని లైవ్ డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబడి ఐక్యవేదిక అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతూన్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని పేర్కొన్నారు. విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు. అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు.

# మానవత స్వచ్ఛంద సంస్థకు సహాయ సహకారాలు అందిస్తాం

### -దేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి. సుబ్రహ్మణ్యం







**అక్షర విజేత, గోపాలపురం,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి బస్ స్టాండ్ సెంటర్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం నాడు శాంతి ర్యాలీ వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి. సుబ్రహ్మణ్యం పాల్గొని శాంతి ర్యాలీ జెండా ఊపి ప్రారంభించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవాళికి మహెూపకారం చేస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలను అత్యంత పవిత్రంగాను నిర్వహిస్తున్నారు ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల లో గాయపడిన మరియు మృతి చెందిన వారిని అంబులెన్స్ మరియు శాంతి రథాలు ద్వారా తరలిస్తున్నారు మరియు పార్థివదేహాల లకు ఉచిత బాడీ ఫ్రెజర్ అందించుట, పర్యావరణ పరిరక్షణ భాగంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం మరియు ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం మరియు విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం అనేక కార్యక్రమాలు నిర్వహించారు ఆ కార్యక్రమాల్లో మేము కూడా భాగస్వాములే పాలుపంచుకుంటామని తెలియజేసినారు. మరియు మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో శాంతి నెలకొల్పడానికి, జీవితంలో విలువలను పునరుద్ధరించి శాంతి సమాజ నిర్మాణం కొరకై మానవత సంస్థ నిరంతరం కృషి చేయుచున్నది మరియు భారతదేశం మరియు ప్రపంచ దేశాలు మానవత సేవలకు అభినందనలు ధన్యవాదాలు తెలుపుతున్నారు అని తెలియజేసినారు. మరియు దేవరపల్లి మండల మానవత అధ్యక్షులు కె. రామకృష్ణ ఆధ్వర్యంలో దేవరపల్లి బి హెచ్ ఎస్ ఆర్ వి ఎల్ ఎం డిగ్రీ కాలేజ్ మరియు జూనియర్ కాలేజ్ స్టూడెంట్స్ ర్యాలీ నిర్వహించినారు అనంతరం మానవహారం నిర్వహించారు. మానవత మండల సభ్యులు, బండి సూర్యప్రకాశరావు, పప్పు వెంకట్రామారావు, నాగేశ్వరరావు, ఆచంట సుభాష్ చంద్రబోస్,టీ లక్ష్మీనారాయణ, వై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, సలీం మరియు దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎల్ఎం డిగ్రీ పిజి కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రెబ్బెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి పై రాస్తా రోకో చేసిన రైతులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన ప్యాక్స్ లో అక్రమలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని,తమకు న్యాయం చేయలని రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.రైతులకు వివిధ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.రైతులు సహకార సంఘంలో పంట రుణాలు తీసుకోకపోయినా తీసుకొనట్లు రుణమాఫీ జాబితా విడుదల కావడంతో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా సహకార సంఘం బ్యాంక్ అధికారులు నేడు సరైన విచారణ జరపలేదు అని రైతులు ఆరోపిస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ రామ్మోహన్ రావు గారికి వివిధ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సంజీవ్ జైస్వాల్ సీఈఓ సంతోష్ పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.మండల అధ్యక్షుడు రమేష్, మాజీ జడ్పీటిసి లు వేమర్ల సంతోష్,దుర్గం సోమయ్య,సీనియర్ నేత,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవాజీ, జిల్లా నేత బోగే ఉపేందర్ మాజీ సర్పంచ్ సోమశేఖర్ మోడెం చిరంజీవి గౌడ్,భాజపా నియోజక వర్గ నేత సొల్లు లక్ష్మి,జిల్లా నేత బాలకృష్ణ,గంటూమేర,రంగు శ్రీనివాస్ గౌడ్,మైనార్టీ అధ్యక్షుడు ఇమ్రోజ్,దుర్గం అన్నాజీ,సంతోష్,రత్నం ఆనంద్, బిజెపి నేత నవీన్ పాల్గొన్నారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com